# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 01.01.2025 | 24 క్యారెట్లు 78,312.00 | కిలో వెండి 1,06,445.00 | 30°C | సంపుటి:3 | సంచిక:70

www.vishalabharati.com



VASAVI® GROUP

You dream. We deliver.

VASAVI® GROUP

You dream. We deliver.

HAPPY NEW YEAR 2025

THINK HYDERABAD.
THINK VASAVI GROUP.

MOST PREFERRED BUILDER OF THE YEAR 2023 BY TIMES GROUP

3 DECADES OF TRUST



## BUILDING A LEGACY OF EXCELLENCE

With over three decades of legacy, Vasavi Group is committed to creating iconic landmarks that inspire generations. Renowned for trust, quality, and innovation, we craft homes and commercial spaces that blend aesthetic brilliance with functional excellence. Our dedication to integrity, transparency, and timely delivery makes us a trusted name in Hyderabad's real estate. Choose Vasavi Group to turn your dreams into reality and experience modern living at its best.

| | | | |
|---|---|---|---|
| 08 Million sq. ft. Built | 17 Commercial Projects | 30 Residential Projects | |
| 50 Million sq. ft. 5 Years Target | 310 Acres Villa Plots Sold | 4510 Apartments Built | 25,000+ Happy Residents |

+91 90191 00099
www.thevasavigroup.com

Members of CREDAI HYDERABAD | NAREDCO TELANGANA

SCAN TO DOWNLOAD ALL PROJECT BROCHURE

RESIDENTIAL | COMMERCIAL | RETAIL | IT PARKS | OPEN PLOTS

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 01.01.2025 | 24 క్యారెట్లు 78,312.00 | కిలో వెండి 1,06,445.00 | 30°C | సంపుటి:3 సంచిక:70

www.vishalabharati.com






## మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు..

- మహిళలు, భద్రతా బలగాల మధ్య ఘర్షణ..
- 20 మందికి తీవ్ర గాయాలు
- భారీగా మోహరించిన భద్రతా బలగాలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

మణిపూర్‌లో మరోసారి ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్‌పోక్పి జిల్లాలో కుకీజో కమ్యూనిటీకి చెందిన మహిళలు, భద్రతా బలగాల మధ్య ఘర్షణ జరిగింది. ఇంఫాల్ ఈస్ట్‌లోని సినామ్ కోమ్ గ్రామాన్ని లక్ష్యంగా చేసుకుని జిల్లాలోని కొండలపై నుంచి

..మిగతా 4 లో



## రెండు రోజుల్లో రూ.1000 కోట్లు

- ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం
- సోమవారం ఒక్కరోజే రూ.402 కోట్ల మద్యం అమ్మకాలు
- మంగళవారం అంతకుమించి అమ్మకాలు
- డిసెంబర్ నెలలో దాదాపు రూ.4000 కోట్ల ఆదాయం

న్యూ ఇయర్ వచ్చిందటే చాలు.. గ్లాసుల గలగల ఉండాల్సిందే. మద్యం ప్రియుల జోష్ మామూలుగా ఉండదు. అందుకే సోమవారం నుండి మద్యం కొనుగోళ్లు జోరుగా సాగాయి. ఏ వైన్స్ షాప్ చూసినా నిండు కళను సంతరించుకుంది. డిసెంబర్ 31 నాడు అసలు చెప్పాల్సిన పనే లేదు. వైన్స్ షాపులు తెరిచి ఉన్నంత వరకు మద్యం ప్రియులు ఎగబడి మరీ కొనుగోళ్లు చేశారు. వైన్స్ షాపులే కాకుండా, రిటైల్ కొనుగోళ్లు కూడా భారీగా జరిగాయి.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

డిసెంబర్ 30, 31 తేదీల్లో కలిపి దాదాపు రూ.1000 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ అంచనా వేస్తోంది. సోమవారం ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో ఒకరోజు ముందు నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. న్యూ ఇయర్ సందర్భంగా మద్యం దుకాణాల్లో భారీగా నిల్వ ఉంచారు. సోమవారం 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 31 నాడు లిక్కర్ అమ్మకాలు సోమవారం కంటే మరింత పెరిగినట్లు

..మిగతా 3 లో

## కార్పొరేట్ స్థాయిలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు

- శాశ్వత భవనాలు నిర్మించనున్న ప్రభుత్వం
- మొదటి దశలో నాలుగు జిల్లాల్లో
- గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం

..మిగతా 3 లో

## సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు

- జనవరి 9 నుంచి 15 వరకు అందుబాటులో
- టికెట్ల రేట్లు యథాతథం
- సన్నద్ధం కావాలని అధికారులకు యాజమాన్యం సూచన

..మిగతా 2 లో

## నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ

- 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు
- ఎస్ఎల్ బీసీ, బ్రాహ్మణవెల్లంల నాకు ప్రథమ ప్రాధాన్యం
- అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదు
- కాంట్రాక్టర్లు పనిచేయకుంటే మంత్రికి చెప్పాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ (SLBC) ప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

..మిగతా 3 లో



## న్యూఇయర్ జోష్

- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు
- 2025కు ఘనస్వాగతం పలికిన ప్రజలు
- తొలి స్వాగతం న్యూజిలాండ్ లో

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశవ్యాప్తంగా కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. టపాసుల మోతలు, కేక్ కటింగ్‌లు, డీజే శబ్దాల మధ్య 'హ్యాపీ న్యూ ఇయర్'

..మిగతా 3 లో

## హైడ్రాపై హైకోర్టు సీరియస్

- రంగనాథ్‌పై చర్యలు తప్పవన్న న్యాయమూర్తి
- నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే కూల్చివేతలా?
- వెంటనే కూల్చివేతలు ఆపాలని ఆదేశాలు
- గతంలో చెప్పినా మళ్లీ అదే పద్ధతా..?
- ఇలాగైతే కఠిన చర్యలు తీసుకుంటామన్న జస్టిస్ కె. లక్ష్మణ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నగరంలోని ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి.. 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడంపై అసహనం వ్యక్తం చేసింది. కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినా




..మిగతా 3 లో



## కేటీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

- తీర్పు ఇచ్చే వరకు అరెస్ట్ చేయొద్దు
- ఏసీబీకి స్పష్టం చేసిన న్యాయమూర్తి
- వాడీవేడిగా కొనసాగిన వాదనలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఫార్ములాఈ రేస్ వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి

..మిగతా 3 లో



## ఏడాదిలో ప్రజలకు మంచి చేశాం..

- హామీల అమలులో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నాం
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

3 లో

## మా జోలికి రావొద్దు..!

### కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరం

- సీఎంతో సమావేశం చాటు మాటు వ్యవహారం కాదు
- అనవసర వివాదాల్లోకి ఇండస్ట్రీని లాగొద్దు
- రాజకీయ దాడి, ప్రతిదాడులకు మమ్మల్ని వాడుకోవద్దు
- కేటీఆర్‌పై టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ఫైర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన సినిమా ఇండస్ట్రీతోపాటు.. రాజకీయాలను సైతం కుదిపేస్తోంది.. అల్లు అర్జున్ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కావాలనే అల్లు అర్జున్ ను అరెస్టు చేశారని.. కక్షపూరితంగా



..మిగతా 3 లో

## ప్రైవేట్ స్కూళ్లపై విద్యా కమిషన్ సీరియస్

- అధిక ఫీజులపై త్వరలో యాక్షన్ స్టార్ట్
- ప్రతి ఏడాది ఫీజులు పెంచడం సమంజసం కాదు
- ఫీజుల నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ కోసం సిఫార్సు
- వారంలో సర్కారుకు నివేదిక సమర్పిస్తాం
- విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ కీలక వ్యాఖ్యలు

2 లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
01.07.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు

- జనవరి 9 నుంచి 15 వరకు అందుబాటులో
- టికెట్ల రేట్లు యథాతథం
- సన్నద్ధం కావాలని అధికారులకు యాజమాన్యం సూచన



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. గత ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా 4,484 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 5,246 బస్సులను సంస్థ నడిపింది. గత సంక్రాంతి అనుభవం దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. జనవరి 9వ తేది నుంచి 15వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ తెలిపింది.హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి.

# రెండు రోజుల్లోరూ.1000 కోట్లు

మొదటిపేజీ తరువాయి భాగం



తెలుస్తోంది. డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచారు. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచడంతో ఆబ్కారీ శాఖకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరినట్లు తెలుస్తోంది.

# ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కమిటీ ఏకగ్రీవం

- రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటేశ్
- ప్రధాన కార్యదర్శిగా బి. జంగయ్య

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**





తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. విన్‌ఫ్లోరా హోటల్‌లో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటేశ్ (కొడంగల్ సీఐ, ఎక్సైజ్), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి. జంగయ్య (సీఐ), ఉపాధ్యక్షులుగా పి. వెంకటయ్య (ఏసీ, వాణిజ్య శాఖ), ఎం. సురేందర్ (ఏఈ, విద్యుత్ శాఖ), వి. ధనరాజ్ (జేఏ, సీఐడీ), రాష్ట్ర కోశాధికారిగా ఆర్ మహేశ్వర్ (ఎస్‌టీవో, ట్రెజరరీ శాఖ), రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా సురేశ్‌బాబు (సీఐ), కే విష్ణువర్ధన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులుగా పి.శ్రీనివాస్ (ఈఎస్ఐ వైద్యారోగ్యశాఖ), కె.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా బి. వెంకటేశ్వర్లు, ఎస్. అశ్విని కుమార్, శివ, బి. ప్రసాద్, శ్రీరాము, కోఆర్డినేటర్‌గా టి. మహేశ్‌రాజ్ ఎన్నికయ్యారు.

# కార్పొరేట్ స్థాయిలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు

మొదటిపేజీ తరువాయి భాగం

సచివాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డితో కలిసి రంగారెడ్డి హైదరాబాద్, మేడ్చల్‌మలాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మలాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్‌లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్ మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ నెలలోనే దీనికి శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందని చెప్పారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్‌పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు.

# నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ

మొదటిపేజీ తరువాయి భాగం



తెలిపారు. జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. SLBC ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని వివరించారు.

SLBC, బ్రాహ్మణవెల్లాంల ప్రాజెక్ట్‌లు తనకు తొలి ప్రాధాన్యమన్నారు. SLBC ఒక వరల్డ్ వండర్.. SLBC పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు. అధికారులు చాలా బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక వేసిన పంట వదిలేశారని.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. SLBC ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి, డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారన్నారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రి ఉన్నారని గుర్తుచేశారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ఆలస్యం అయితే. అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని చెప్పారు. SLBC పూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి... నీళ్లు తీసుకోవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# హైడ్రాపై హైకోర్టు సీరియస్

మొదటిపేజీ తరువాయి భాగం

మళ్లీ అదే పద్ధతి కొనసాగిస్తున్నారని.. ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని న్యాయస్థానం హెచ్చరించింది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని ఖాజాగూడలో హైడ్రా నిర్మాణాలను కూల్చి వేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని కొన్ని నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తర్వాతనే చర్యలు చేపట్టారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారని జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. అయితే, నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా? నోటీసులు జారీ చేసి భాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణల తొలగింపునకు సంబంధించి చట్టప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ వివరణ తీసుకొని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కేటీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

మొదటిపేజీ తరువాయి భాగం

కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది.కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది.

**నిబంధనలు ఉల్లంఘించారన్న ఏజీ..**

హైకోర్టులో ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు

# మా జోలికి రావొద్దు..!

మొదటిపేజీ తరువాయి భాగం

వ్యవహరించారంటూ విమర్శలు చేస్తున్నారు.. ఇటీవల సినీ ఇండస్ట్రీలోని ప్రొడ్యుసర్లు, డైరెక్టర్లు, పలువురు నటులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే.. ఈ భేటీపై కూడా స్పందించిన కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు. సినిమా వాళ్లతో సీఎం రేవంత్ రెడ్డి సెటిల్మెంట్ చేసుకున్నారని తెలిపారు. కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

**అనవసర వివాదాల్లోకి లాగొద్దన్న దిల్ రాజు..**

అందులో.. సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటు మాటున జరిగిన వ్యవహారం కాదని అందరికీ తెల్సిందేనని చెప్పుకొచ్చారు. సినీ ఇండస్ట్రీ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కాంక్షించారని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్ గా తీర్చదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించడం జరిగిందన్నారు. అనవసర వివాదాల్లోకి తెలుగు చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని సూచించారు. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరిని కోరుతున్నామని దిల్ రాజు పేర్కొన్నారు. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నామంటూ దిల్ రాజు ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లపై విద్యా కమిషన్ సీరియస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ గురించి చెప్పనవసరం లేదు. అడ్మిషన్ ఫీజు, డొనేషన్లు, ట్యూషన్ ఫీజుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు విద్యా సంస్థల అధిక ఫీజుల బాదుడుపై విద్యార్థుల తల్లిదండ్రులు పలు మార్లు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే త్వరలో ఫీజుల కట్టడికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలనుకోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు.

'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది.

# ఏడాదిలో ప్రజలకు మంచి చేశాం..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ రంగంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినా కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయారన్నారు. పాలమూరుపై రూ.27 వేల కోట్లు, సీతారామపై రూ.9 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదన్నారు. దేవాదుల, కల్వకుర్తి, భీమా, కోయిల్‌సాగర్, ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేయలేదన్నారు. సీతారామకు 67 టీఎంసీలు, సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీఎంసీల నీటి కేటాయింపులు పొందేందుకు వేగంగా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అలాగే మేము చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేశాము అని ఉత్తమ్ పేర్కొన్నారు. అలాగే స్వతంత్ర భారతదేశంలో కులగనన చేయడం మొదటి సారి. ఇక సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీరణ అమలు చేస్తాము. కొత్త రేషన్ కార్డులు, రేషన్ ద్వారా సన్న బియ్యం అందరికీ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు మంత్రి. అయితే 2025 ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ లో మేము.. తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు వచ్చే విధంగా ముందుకు వెళ్తున్నాం. అదే విధంగా కొత్త రేషన్ కార్డులు అందించే విధంగా ముందుకు వెళ్తాం. ఈ సాగులో రికార్డు స్థాయిలో ధాన్యం పండటం జరిగింది.

# న్యూఇయర్ జోష్

మొదటిపేజీ తరువాయి భాగం

అంటూ ప్రజలు 2025కి ఘన స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ ప్రజలు కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సర వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. నగరాల నుంచి మొదలుకొని పట్టణాలు, గ్రామాల వరకు ప్రజలు వీధుల్లోకి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కొత్త ఏడాదికి స్వాగతమంటూ సంబరాలు చేసుకున్నారు.

**తొలి స్వాగతం న్యూజిలాండ్‌లో..**

భారత కాలమానం ప్రకారం 2024 డిసెంబర్ 31 సాయంత్రం 4.30గంటలకే న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం నూతన సంవత్సరానికి (2025 జనవరి 1కి) ప్రపంచంలోనే ముందుగా స్వాగతం పలికింది. భారతదేశం తర్వాత ప్రపంచంలో 43 దేశాలు కొత్త ఏడాదికి ఆలస్యంగా స్వాగతం పలికితే ఆఖరున అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులను నూతన సంవత్సరం పలకరిస్తుంది. రష్యాలో జనవరి 1న, జనవరి 14న రెండుసార్లు నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తారు. అదే వియత్నాం, ఇజ్రాయెల్, చైనా, సౌదీ అరేబియాలో జనవరి 1న కాకుండా స్థానిక క్యాలెండర్ ప్రకారం వేడుకలను నిర్వహిస్తారు. క్రైస్తవులు జనవరి 1, 14 తేదీల్లో ప్రాంతాల వారీగా వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. చైనీస్, వియత్నామీస్, నిర్వహిస్తారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
01.07.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు..

సాయుధ వ్యక్తులు కాల్పులు జరిపిన తర్వాత కేంద్ర బలగాలు ఇంఫాల్ ఈస్ట్, కాంగ్‌పోక్పి జిల్లాల్లో పలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. భద్రతా బలగాలను నియంత్రించడానికి మహిళా నిరసనకారులు ప్రయత్నించారు. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలోనే 20 మంది మహిళలు గాయపడ్డట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై మహిళా సంఘాలు నిరసన తెలిపాయి. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కుకీ మహిళలను భద్రతా బలగాలు లక్ష్యంగా చేసుకున్నాయని కుకీ ఉమెన్స్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆరోపించింది. ప్రస్తుతం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు భద్రతా బలగాలను ఆ ప్రాంతంలో మోహరించినట్టు మణిపూర్ పోలీసులు వెల్లడించారు.



## బ్రాహ్మణీయ మనువాద మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- యానాల వీరారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం
- ఎం. డేవిడ్ కుమార్

సూర్యాపేట, విశాల భారతి

యనాల వీరారెడ్డి స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని ఎం. డేవిడ్ కుమార్ సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శిఅన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత యానాల వీరారెడ్డి 34వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటనికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ యానాల వీరారెడ్డి చిన్న వయస్సు నుండే విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడై."పల్లెలే మా పాఠశాలలు ప్రజలే మా గురువులు" అంటూ దోపిడీ, పీడనలు లేని సమాజంకై పోరు నడిపాడని కొనియాడారు. విద్యార్థి దశలో పిడి ఎస్ యూ విద్యార్థి సంఘంలో అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకుడిగా, జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా కేంద్రంగా విద్యార్థి సమస్యల పరిష్కారంకై రాజీలేని పోరాటం చేశారని అన్నారు. విద్యార్థి పోరాటాల విస్తృతంగా కోసం ఆనాటి పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేవరకొండ ప్రాంతానికి తరలివెళ్లి భూస్వామ్య దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మించాడని తెలిపారు. అదే విధంగా సారా మహమ్మారికి వ్యతిరేకంగా,సారా కాంట్రాక్టర్ల దోపిడీని,ఎరువుల బ్లాక్ మార్కెట్ ను అరికట్టాడని పేర్కొన్నారు. ఈ పోరాటాలతో బెంబేలెత్తిన రౌడీ మూకలు యానాల వీరారెడ్డిని కిడ్నాప్ చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేసి హత్యాయత్నానికి పూనుకున్నారని తెలిపారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా దేవరకొండలో వేలాదిమందితో భారీ సభను తన నాయకత్వం వహించి ప్రజలను చైతన్యవంతం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, నాయకులు ప్రవీణ్, మందడి శ్రావణ్, శ్రీధర్, మహేష్,పవన్, వినయ్, ఉదయ్, రాము పాల్గొన్నారు.

# బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

- క్రీడాకారులకు ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, విశాలభారతి:



కమలాపురం గ్రామంలో మంగళ వారం నాడు కమలాపురం యూత్ నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి టీం సభ్యులు గ్రామ పెద్దలు పూల గుచ్చంతో స్వాగతం పలికి కమలాపురం రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువతో సత్కరించారు. అనంతరం ఫైనల్ కి చేరుకున్న సమితి సింగారానికి చెందిన మ్యాగీ లెవెన్ , కమలాపురానికి చెందిన కింగ్స్ లెవెన్ టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇద్దరు కెప్టెన్ సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి ఫైనల్ మ్యాచ్ ని ప్రారంభించారు. మ్యాచ్ ముగిసిన తరువాత గెలుపొందిన మ్యాగీ టీం సభ్యులకు బహుమతులు అందజేసి 20వేల రూపాయలు ప్రైజ్ మనీని అందించారు. అదే విధంగా రన్నర్ టీం కింగ్స్ ఎలెవన్ టీం సభ్యులకు 12 వేల రూపాయలు ప్రైజ్ మరియు షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత గొప్పగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన కమలాపురం యూత్ సభ్యులను అభినందించారు. ఈ టోర్నమెంట్ లో 36 టీములు పోటీలో పాల్గొనగా మ్యాగీ లేవేన్,కింగ్స్ లెవెన్ టీములు మాత్రమే ఫైనల్ కి చేరుకున్నాయని ఈ రెండు టీం లో మ్యాగీ లెవెన్ టీం విజేతలుగా నిలిచిందని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓటమిపాలైన వారు నిరుత్సాహపడకూడదని ఈరోజు ఓటమిని స్నేహభావంతో అంగీకరించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని క్రీడాకారులకు అన్ని విధాలుగా నా సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమలాపురం గ్రామ ప్రజలు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులుగా చింత వెంకన్న

డోర్నకల్, విశాలభారతి:

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎం. జె .ఎఫ్. మాదిగ జర్నలిస్టుల ఫోరం. మాదిగ జర్నలిస్టు అందరినీ ఏకం చేసి జాతి ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం. జె. ఎఫ్. మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమించడం జరిగింది ఎం. జె. ఎఫ్. మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులుగా మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్నకు నియామక పత్రం మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ. సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్య. వంకాయలపాటి తిరుమలరావు. చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంజెఎఫ్ మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమించడం జరిగింది. మాదిగల ఆంక్షలు మేరకు మాదిగ జాతి ఉద్యమంలో నా వంతు పాత్ర కల్మషం లేకుండా నిర్వహిస్తానని నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన బాధ్యతను మరింత బలాన్నిచ్చిందని ఈ నా ఎన్నిక కు సహకరించిన ఎంఎస్. పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియామకం

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ అంగరి ప్రదీప్ అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భీమ్‌గల్ మండలంలోని 20 గ్రామాలకు గ్రామస్థాయి కమిటీలను ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడిగా రవీందర్ భీమా,ప్రధాన కార్యదర్శిగా కార్తిక్,కోశాధికారిగా దినేష్ ముండి,ఉపాధ్యక్షులుగా సూర్యం,రాము లను నియమించారు.అనంతరం వారికి నియామక పత్రాలు అందించి రాష్ట్ర కో చైర్మన్ అంగరి ప్రదీప్ మాట్లాడుతూ.. తమ అస్తిత్వం కోసం,ఆత్మగౌరవం కోసం మాలలు ఐక్యం కావల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మాలలు నిశబ్దంగా ఉండడం వల్ల కుట్రదారులు మాల జాతిపై కుట్రలు చేస్తున్నారన్నారు. మనువాదు లకు అమ్ముడుపోయిన కొందరు స్వార్థపరులు తమ స్వార్థం కోసం వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని,ఆర్ఎస్ఎస్, బీజేపీలకు మాదిగలపై నిజంగా ప్రేమ ఉంటే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి వర్గీకరణ చేయాలి. అలా కాకుండా రాష్ట్రాలకు అధికారం ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకం. అందుకే మాలలుగా మేం వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామని, రాష్ట్రంలోని ప్రతి మాలపల్లెకు,మాల గడప గడపకు ఉద్యమాన్ని విస్తరించి రాబోయే రోజుల్లో మాలలకు వ్యతిరేకంగా పని చేసే ఏ రాజకీయ పార్టీనైనా బొంద పెడతాం అని అన్నారు. కమిటీ సభ్యులు ప్రమాణం అనంతరం మాలజాతి అభివృద్ధి కొరకు పాటుపడతామని ఉద్యమం బలోపేతానికి శక్తి వాంఛనా లేకుండా కృషి చేస్తామని తెలిపారు.



## పదవతరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాదించాలి

- బాలెంల హైస్కూల్ ని సందర్శించిన
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్
- పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, విశాల భారతి

సూర్యాపేట రూరల్ పరిధిలో గల బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సిలబస్ నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి పదవ తరగతి లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేసుకోవలని సూచించారు.కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న 6 వ తరగతి విద్యార్థులని పలు ప్రశ్నలు అడగగా విద్యార్థులు చెప్పిన సమాధానాలకి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థులకి ఫిజిక్స్ సబ్జెక్ట్ పై పలు ప్రాబ్లమ్స్ వేయగా అందరు ఆ ప్రాబ్లమ్స్ కి సరైన సమాధానం చెప్పగా కలెక్టర్ విద్యార్థులని మెచ్చుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల క్లాస్ నోట్స్ పరిశీలించగా రైటింగ్ బాగుందని అలాగే ఇంగ్లీష్ లో విద్యార్థులు చక్కగా మాట్లాడటంతో కలెక్టర్ మెచ్చుకున్నారు.విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలలో శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల కి మరల వస్తా అని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి పాఠశాల స్థాయి లోనే కంప్యూటర్ లో స్కిల్స్ నేర్చుకుంటే భవిష్యత్ లో ఉన్నత స్థానానికి ఎదగవచ్చని పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్, ఎం ఈ ఓ శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు సోమశేఖర్, సైదులు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## సుధాబ్యాంకుకు ఐఎస్‌వో సర్టిఫికెట్ ప్రధానం

అంతర్జాతీయ సర్టిఫికేషన్ ప్రధానం

సూర్యాపేట, విశాల భారతి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుశాఖలు కలిగి ఉండి ఇరవై ఐదవ సంవత్సరములో అడుగుపెట్టిన సుధాబ్యాంకు ఐ ఎస్ వో సర్టిఫికెట్ సాధించింది. మంగళవారం బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో హైమ్ అంతర్జాతీయ సర్టిఫికెషన్ సంస్థ ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య వారి కంపెనీ తరపున ఈ సర్టిఫికెట్ ను చైర్మన్ మిలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ కు అందజేశారు. ఈ సందర్భముగా హైమ్ కంపెనీ శివయ్య మాట్లాడుతూ బ్యాంకు యం.డి. సిబ్బంది, పాలకవర్గము పనితీరు రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అన్ని పాలసీలను, సర్క్యూల ర్ లను పాటిస్తున్న సుధాబ్యాంకు ను నిశితంగా పరిశిలించి ఈ సర్టిఫికెట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సర్టిఫికెట్ అత్యుత్తమ సాంకేతికత, సృజనాత్మకత, నవ్యత కలిగి ఉన్న శాస్త్రపరిశోధన, ఫార్మ, హస్పిటల్స్ సేవారంగాల వారికి ఇస్తామని తెలియచేశారు. ఈ సందర్భముగా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు పెద్దిరెడ్డి గణేష్‌మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలు, నూతన సంవత్సర వేడుకలతో పాటుగా ఐ ఎస్ వో సర్టిఫికెట్ ఇదే రోజు రావడం అందరికీ ఆనందంగానూ, గర్వంగానూ ఉందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా తమ బ్యాంకు ఎన్నో సేవలు అందిస్తూ క్రమశిక్షణతో నిర్విరామంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మార్పు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. 25 సంవత్సరాల కాలంలో ఎన్నో కోపరేటివ్ బ్యాంకులు వచ్చాయని కొన్ని దివాలా తీసిన సంఘటనలు ఉండగా తమ బ్యాంకు పాతికేండ్ల ప్రస్థానంలో మరో మైలురాయిని సాధించిందని వెల్లడించారు. సుధా బ్యాంకు ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించేందుకు సహకరించిన బ్యాంకు ఖాతాదారులకు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్యాంకు చైర్మన్ మిలా మహదేవ్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు బోనగిరి భాస్కరు, శంకర్లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, బాణావత్ సుజాత, డా. మిలా సందీప్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, వస్త్ర వ్యాపారి గండూరి శంకర్, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ బోనాల రవీందర్, గాలి శ్రీనివాసునాయుడు, పిట్టల వెంకన్న, బోలిశెట్టి మధు, గండూరి రమేష్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, గుండా రమేష్, ప్రొఫెసర్ విద్యాసాగర్, తోట శ్యామ్ ప్రసాద్, బ్యాంకు మేనేజర్లు రవీందర్ రెడ్డి, సైదులు, మాధవి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తపస్వి స్వచ్ఛంద సంస్థ వారికి లిటిల్ ఫ్లవర్ పాఠశాల చేయూత

బాల్కొండ,విశాలభారతి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భీంగల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆర్మూర్ లోని తపస్వి స్వచ్ఛంద సేవా సంస్థ ఆశ్రమాన్ని సందర్శించారు. వీరంతా ఆశ్రమంలోని పిల్లలతో మమేకమై నూతన సంవత్సరా వేడుక ఉల్లాసంగా జరుపుకున్నారు.అనంతరం ఆశ్రమంలోని పిల్లలకు లిటిల్ ఫ్లవర్ పాఠశాలలోని పిల్లలు వారు జామచేసుకున్న డబ్బులతో,క్లాస్ టీచర్ తరపున పెన్సిల్లు, పెన్నులు,ఎగ్జామ్ పాడ్స్,నోట్ బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ షఫీ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఇటువంటి ఆశ్రమాలను సందర్శించి సేవలను చేయడం ద్వారా సేవా భావాన్ని అలవర్చుకొని గొప్ప సంఘ సంస్కర్తలుగా రూపు దిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు పల్లవి, భానుప్రకాష్ లను పాఠశాల డైరెక్టర్ సన,ప్రిన్సిపాల్ రాధా కృష్ణన్ నాయర్ పాఠశాల సిబ్బంది అభినందించారు.



## నూతన సంవత్సరం సందర్భంగా అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్


దేవరుప్పల, విశాల భారతి

31 సందర్భంగా అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ ఏర్పాటు చేసి పోలీసువారి సూచనలు చేశారు. డిసెంబర్ 31,నూతన సంవత్సరం సందర్భంగా దేవరుప్పుల మండలం ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దేవరుప్పుల ఇన్స్పెక్టర్ ఊర సుజన్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 31,నూతన సంవత్సరం సందర్భంగా అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మోటార్ సైకిల్స్ మితిమీరి డ్రైవింగ్, ద్విచక్ర వాహనంపై ముగ్గురు కూర్చొని వెళ్లినా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి చిన్న గొడవలకు దిగిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని, రాత్రి సమయంలో గుంపులుగా గుమి గూడినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ పోలీసు నిఘా, బందోబస్తు ఉంటుందని, మైనర్ లకు డ్రైవింగ్ పై చాలా కఠినమైన చర్యలు ఉంటాయని, హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల ఎస్ ఐ ఊర సృజన్ కుమార్. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జక్కిడి శివ చరణ్ రెడ్డికి శుభాకాంక్షలు

సూర్యాపేట, విశాల భారతి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డిని పిల్లలమర్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల సైదులు, జేర్రిపోతుల సందీప్ గౌడ్ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

తుర్కయంజాల్, విశాలభారతి:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సిపిఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్లో పదేపదే అంబేద్కర్ పేరును స్మరించకుండా దేవుని స్మరిస్తే స్వర్గానికి పోతారని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం అంటరానితనం కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తు చేశారు. అలాంటి అంబేద్కర్ ను అవమానించడం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ అపార విజ్ఞానవంతుడని కొనియాడుతుంటే భారతదేశంలో మతోన్మాద బిజెపి అంబేద్కర్ ను అవహేళన చేయడం సరైనది కాదన్నారు. దేశ సంపదను అంబానీ ఆదాని లాంటి కార్పోరేటు శక్తులకు దార దత్తం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బేసిరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థించడం సరైనది కాదని హెచ్చరించారు. తక్షణమే అంబేద్కర్ పై చేసిన అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాంచందర్, జగదీష్, చంద్రమోహన్, ఏర్పుల నర్సింహా, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,శ్యాం సుందర్, జంగయ్య, అంజయ్య, బుగ్గరాములు, పంది జగన్, నర్సిరెడ్డి, సుమలత, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం అవసరం

- 75 సంవత్సరాలు ఓబీసీల రాజకీయ అప్రాప్తత "
- మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళ భరణం కృష్ణమోహన్

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:




సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వాకుల భరణం కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఓబీసీల రాజకీయ అప్రాప్తత" అనే మేధో సమావేశంలో పాల్గొనే అవకాశం కలిగిందని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ సభలో ఓబీసీల చారిత్రక విస్మరణను ప్రస్తావించాను. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఓబీసీలను పూర్తిగా పక్కన పెట్టడం, వారి హక్కులు, ప్రాతినిధ్యం, మరియు సామాజిక న్యాయంపై దాని ప్రభావం గురించి చర్చించడం జరిగింది. ఓబీసీలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని,రాజ్యాంగ పట్ల సవినయ గౌరవంతో పాటు, అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రాపర్తతాదిన రాజకీయం అవసరం, ఈ సందర్భంలో, ఓబీసీల చరిత్రాత్మక విస్మరణను సరిదిద్దడానికి, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో వారి పాత్రను పెంచడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు, బీసీలు అంటే వెనుకబడిన తరగతుల వారు అనే కాకుండా తమ హక్కుల కోసం అభివృద్ధి కోసం ముందుకు రావాలని శాంతియుతంగా సాధించుకునే వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు. మన బీసీలలో ఉన్న ప్రముఖ నాయకులు రాజకీయ నాయకుల వెనుక కాకుండా ముందువరుస నాయకత్వ లక్షణాలు మన భావితరాలకు అందించాలని అదే బీసీల బానిస సంకెళ్లను తెంచుతుందని అన్నారు,ఇగోలు పక్కన పెట్టి చిన్న పెద్ద తారతమ్యాలు పక్కన పెట్టి ఐక్యమత్యంతో రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్ వార్డ్ మెంబర్ కార్పొరేటర్ ఎన్నికలలో దామాషా పద్ధతిన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఐక్యమత్యమే మహాబలం అని అన్నారు మన ఓట్లు మనం వేసుకుని మనం రాజ్యాధికార సాధించు కోవాలని అన్నారు అన్ని వెనుకబడిన కులాల సంఘాలు ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ఓబీసీ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కిరణ్, ఓ బి సి ఫ్రంట్ మహిళా విభాగం వసుమతి యాదవ్, వనపర్తి జిల్లా మధు యాదవ్, కృష్ణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం రాఘవేంద్ర, వడ్డెర సంఘం నాయకులు రాజు, రజక సంఘం నాయకులు అశోక్, నాయి బ్రాహ్మణ సంఘం, రజక సంఘం నాయకులు రాములు, ఈశ్వరయ్య, కుమ్మరి సంఘం నాయకులు కృష్ణయ్య, మ్యాదరి మహేంద్ర సంఘం నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

- పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి
- ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు బి. వంశీ డిమాండ్

ఇబ్రహీంపట్నం, విశాలభారతి:

విద్యార్థులకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు బి.వంశీ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్కు చరణ్, ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిందనీ తెలిపారు. 2020 కోవిడ్ సమయంలో దొంగచాటుగా తీసుకు వచ్చిన జాతీయ విద్యా విధానం విద్యార్థులను శాస్త్రీయమైన విద్య వైపు కాకుండా అశాస్త్రీయ మైన కాషాయీకరణను పెంచి పోషించే వైపు తీసుకు వెళుతుందని విమర్శించారు. దీనిలో భాగంగానే ప్రాథమిక పాఠశాలల మూసివేత, ఇంటర్ కళాశాలలను విలీనం చేసే కు ట్రకు పాల్పడుతున్నాయన్నారు. ఈ విద్యా విధానాన్ని ఎత్తివేయాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్దెల శ్రీకాంత్, కంబాలపల్లి విప్లవ కుమార్ డివిజన్ ఉపాధ్యక్షులు చింతకింది లక్ష్మణ్ డివిజన్ కమిటీ సభ్యులు బండి సందీప్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాసురాలు నందమూరి సబితా రాణికి డాక్టరేట్

నేరేడుచర్ల, విశాలభారతి:



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామానికి చెందిన నందమూరి బాబురావు కూతురు నందమూరి సబితా రాణికి కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం వారు గ్రంథాలయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించారు. ఆమె "రిసోర్స్ షేరింగ్ అండ్ నెటవర్కింగ్ అఫ్ ఇంజనీరింగ్ కాలేజీ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్ ఆఫిలియేటెడ్ టూ జెయన్టియు" అనే అంశంపై డా. అవినేని కిషోర్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ అంశంపై ఆమె అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని తన పరిశోధనా పత్రాలను సమర్పించారు. సబితా రాణి కి లైబ్రేరియన్‌గా 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఆమె గ్రంథాలయాల ఆధునీకరణ మరియు సమాచార సేవల అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రసంశనీయం .ఈ సందర్భంగా సబితా రాణికి యూనివర్సిటీలో పలువురు అధ్యాపకులు, స్నేహితులు తోపాటు పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీ యువతరం మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# నూతన సంవత్సరంలో సకల సౌఖ్యాలు సిద్ధించాలి

- మాజీ ఎంపీటీసీ మీసాల ఉపేందర్

పాలకీడు, విశాలభారతి:



మండల ప్రజాప్రతినిదులకు,అధికారులకు ,నాయకులకు,పాత్రికేయులకు,కార్మికులు ,కర్షకులు,విద్యార్థినివిద్యార్థులకు,ప్రజలకు ఎంపిటిసిల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరియలని, సకల సౌఖ్యాలు సిద్ధించాలని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, ప్రజాపాలన ద్వారా అన్ని వర్గాల ప్రజలను సుస్థిరమైన అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి,ప్రజలందరికీ, భగవంతుని కృప సంపూర్ణముగాలభించాలని నూతన ఆశలు ,ఆశయాలతో ప్రతీ ఒక్కరూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని యువత తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జీవితం పట్ల సరైన దృక్పథం,సంకల్పబలం ఉంటేనే లక్ష్య సాధనలో సఫలీకృతులవుతారని ఉద్ఘాటించారు.



# బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

- క్రీడాకారులకు ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, విశాలభారతి:

కమలాపురం గ్రామంలో మంగళ వారం నాడు కమలాపురం యూత్ నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి టీం సభ్యులు గ్రామ పెద్దలు పూల గుచ్చంతో స్వాగతం పలికి కమలాపురం రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువతో సత్కరించారు. అనంతరం ఫైనల్ కి చేరుకున్న సమితి సింగారానికి చెందిన మ్యాగీ లెవెన్ , కమలాపురానికి చెందిన కింగ్స్ లెవెన్ టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇద్దరు కెప్టెన్ సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి ఫైనల్ మ్యాచ్ ని ప్రారంభించారు. మ్యాచ్ ముగిసిన తరువాత గెలుపొందిన మ్యాగీ టీం సభ్యులకు బహుమతులు అందజేసి 20వేల రూపాయలు ప్రైజ్ మనీని అందించారు. అదేవిధంగా రన్నర్ టీం కింగ్స్ ఎలెవన్ టీం సభ్యులకు 12 వేల రూపాయలు ప్రైజ్ మరియు షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత గొప్పగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన కమలాపురం యూత్ సభ్యులను అభినందించారు. ఈ టోర్నమెంట్ లో 36 టీములు పోటీలో పాల్గొనగా మ్యాగీ లేవేన్,కింగ్స్ లెవెన్ టీములు మాత్రమే ఫైనల్ కి చేరుకున్నాయని ఈ రెండు టీం లో మ్యాగీ లెవెన్ టీం విజేతలుగా నిలిచిందని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓటమిపాలైన వారు నిరుత్సాహ పడకూడదని ఈరోజు ఓటమిని స్నేహభావంతో అంగీకరించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని క్రీడాకారులకు అన్ని విధాలుగా నా సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమలాపురం గ్రామ ప్రజలు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ రంగాన్ని కాపాడుకుందాం

- ప్రయివేట్ కరణను అడ్డుకుందాం
- నెమ్మాది వేంకటేశ్వర్లు

సూర్యాపేట, విశాల భారతి

కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోది ప్రభుత్వం మరింత దూకుడుగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ కరణ చేసేందుకు ఆసక్తి చూపుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాడు విద్యుత్ ఈ ఈ కార్యాలయంలో ఆర్టిజన్ కార్మికులతో కరపత్ర ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఇప్పటికే చండీగఢ్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్కం లను ప్రయివేట్ పరం చేసే ప్రయత్నం మొదలు పెట్టారని, దొడ్డి దారిన స్మార్ట్ మీటర్లు తెచ్చి పవర్ గ్రిడ్ సబ్ స్టేషన్లు గంప గుత్తగా ఔట్ సోర్సింగ్ చెయ్యాలని అదేశించి దేశానికి వెలుగును నింపే విద్యుత్ రంగాన్ని ప్రయివేట్ పరం చేసి విద్యుత్ కార్మికులను ,ప్రభుత్వ, ఉద్యోగులను బజార్ పాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ విద్యుత్ సంస్థలతో ఒప్పందాన్ని కుదుర్చుకుందనీ ఆరోపించారు. మోది గుజరాత్ మిత్రుడు ఆధానికి అప్పజెప్పి లాభాలతో నడుస్తున్న సంస్థను ప్రజలకు భారంగా మారుస్తున్నారని విమర్శించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వము దక్షిణా హైద్రాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను అధాని గ్రూపు కు కట్ట పెట్టడానికి ప్రయత్నాలను పవర్ గ్రిడ్ ఉద్యోగులు అడ్డుకున్నా కాని ఉత్తర ప్రదేశ్, చండీగఢ్ విద్యుత్ ఉద్యోగ కార్మికులు మాదిరిగానే తెలంగాణ విద్యుత్ ఉద్యోగ కార్మికులు 2000 సవంత్సరములో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలనీ పిలుపునిచ్చారు. లాభాల్లో నడిసే విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మజూపడం మోది ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని నెమ్మాది డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, నరేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

- నామస్మరణతో మార్మోగిన అయ్యప్ప ఆలయం

ఆమనగల్లు, విశాల భారతి :

ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం మంగళవారం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. గురుస్వామి మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో ఆలయంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పడిపూజ సందర్భంగా స్వామి విగ్రహానికి పంచామృతాలతో ముఖ్య అతిధులు గురుస్వాములు బ్రహ్మర్శి రంజిత్ తాంత్రి, దేశ్ పాండేలతో కలిసి ఆచారి అభిషేకం చేశారు. అనంతరం జరిగిన మెట్ల పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. పూజ సమయంలో ఆలయం స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో దద్దరిల్లింది. పూజా కార్యక్రమంలో భాగంగా గురుస్వాములు పాడిన అయ్యప్ప గీతాలతో ఆలయ ప్రాగణం భక్తిభావంతో పొంగిపొర్లింది. స్వామివారి పల్లకి సేవ, స్వాముల నృత్యాలు కన్నుల పండగలా జరిగాయి. ఈ పడిపూజకు అయ్యప్పస్వామి భక్తులు కుటుంబ సమేతంగా తరలిరావడంతో ఆలయం పూర్తిగా నిండిపోయింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
01.07.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
6
vishalabharathi Telugu Daily





## కె.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక

- కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించిన కె.ప్రసాద్ రెడ్డి
- 20 మంది పిల్లలకు ఉచిత సైకిళ్లు పంపిణీ
- హర్షం వ్యక్తం చేస్తున్న పిల్లల తల్లిదండ్రులు

**జహీరాబాద్,విశాలభారతి:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిదిలోని కోహీర్ మండలంలో సజ్జాపూర్ గ్రామంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తమ కుటుంబ సభ్యులతో కలసి కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ హయాంలో ప్రజలకు పట్టించుకోని పాపాన పోలేదని వాపోయారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల అహంకారం చాల ఎక్కువైందని ఇప్పుడు అలాంటి అహంకారం సాగవని ప్రజలు అన్ని ఘమనిస్తున్నారని ఆయన మండిపడ్డారు.రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పతలకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సజ్జాపూర్ గ్రామంతో పాటు మరో 5 గ్రామాలపై ఆయన ప్రత్యేక చోరువాతీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్,కు బహుమతిగా అందజేస్తామన్నారు.కాంగ్రెస్ లో జాయిన్ అయిన వారిలో చాకలి మహేష్,చాకలి శ్రీనివాస్,నింగని నర్సింలు, పద్మమ్మ,చాకలి నర్సింలు,తదితరులు ఉన్నారు. అనంతరం మరో 20 మంది విద్యార్థులకు ఆయన సొంత నిధులతో ఆయన ఆధ్వర్యంలో కానుకగా సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు పిల్లల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేస్తూ..ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జహీరాబాద్, విశాల భారతి**



జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల ప్రజలు సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.






## నూతన సంవత్సర వేడుకలు శ్రుతిమించితే కఠిన చర్యలు తప్పదు

- బాలానగర్ జోన్ ఏడీసీపీ సత్యనారాయణ

**కూకట్ పల్లి,విశాలభారతి:**

నూతన సంవత్సర వేడుకలలో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతన సంవత్సర వేడుకలు సజావుగా జరుపుకోవడంపై అవగాహనా కార్యక్రమం మంగళవారం బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో సహకారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా బాలానగర్ జోన్ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ, ఏసీపీ జి. హనుమంతా రావు హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏడీసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, సక్రమంగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీసులు కఠిన నిబంధనలను చేపట్టారని తెలిపారు. ముక్యంగా నగర వ్యాప్తంగా రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడినా,సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానిత ప్రాంతాలలో తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.ఇక,మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, ప్రధాన మార్గాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని, ఎవరైనా డ్రంక్ డ్రైవ్‌లో దొరికితే వదిలి పెట్టేది లేదన్నారు. కొందరు వ్యక్తుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాల ద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, ఈ క్రమంలో బాలానగర్ పరదిలో మంగళవారం రాత్రి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.అనంతరం ఎసిపి హనుమంతా రావు నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు.. ఈవెంట్ వేదికల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అన్నారు. అదనంగా, శబ్ద కాలుష్య నిబంధనలకు అనుగుణంగా రాత్రి 10 గంటల తర్వాత బహిరంగ లౌడ్ స్పీకర్లను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, బ్రైట్ ఫ్యూచర్ ఎన్జీవో ప్రతినిధులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు



## క్యాబ్ డ్రైవర్స్ సమస్యలపై సిపి పునరాలోచించాలి

- టీజీ టాక్సీ ఓనర్స్ జెఎసి.

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

సుధీర్ బాబు క్యాబ్ డ్రైవర్స్ పై చేసిన ప్రత్తిక ప్రకటనకు స్పందిస్తూ టీజి టాక్సీ ఓనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో బొంగు రవి గౌడ్,కొండల్ రెడ్డి,సతీష్, వినయ్ భూషణ్ నాగరాజు స్వామి ముదిరాజ్ ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసలు ఓలా, ఉబర్ వారికి చట్టబద్ధత లేదు. కానీ వారి మాటలు పట్టించుకోని డ్రైవర్స్ పై ఎలా ఫైన్ వేస్తారన్నారు.కస్టమర్స్ గురించి ఆలోచించినట్టే డ్రైవర్ల సమస్యల గురించి ఆలోచించలన్నారు. డిసెంబర్ 31 నైట్ దాదాపు చాలా వరకు కష్టమర్స్ ఆల్కహాల్ తీసుకొని ఎంజాయ్ చేస్తూ రైడ్ బుక్ చేసుకొని డ్రైవర్తో నానా రకాలుగా విసిగిస్తూ అసభ్యకర మాటలు మాట్లాడుతూ ఇబ్బంది పెడుతూ వారి గమ్యస్థానం చేరుకునే వరకు నరకం చూపిస్తారన్నారు. తమరు చెప్పినట్లు రైడ్ క్యాన్సిల్ చెయము. మేము కూడా చట్టాలను గౌరవిస్తాం కానీ అదేవిధంగా కష్టమర్స్ కూడా డ్రైవర్ పై ఎలాంటి దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి అని మీరు తగు ప్రకటన చేయలన్నారు.ధీంతో మేము కూడా ధైర్యంగా డ్రైవ్ చేస్తాం అన్నారు.దీని గురించి పునరాలోచించాలని వారు కోరారు.



## దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

- మన్మోహన్ సింగ్ ను సమాజం ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుంది
- చిలుక మధుసూదన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

భారత దేశ మాజీ ప్రధాని,ప్రముఖ ఆర్థిక వేత్త,కాంగ్రెస్ పార్టీ పెద్దలు దివంగత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. మన దేశం గొప్ప మేధావిని కోల్పోందని ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ప్రధానిగా తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటదిచిలుక మధుసూదన్ రెడ్డి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్,సి హెచ్ బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,అంజయ్య,మేకం లక్ష్మి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,నరసింహ,బండి మధుసూదన్ రావు,నవరాజ్ గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్త,ఇబ్రహీం,తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు

## హత్యకేసులో నిందితురాలికి జీవిత ఖైదు

- అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- నిందితురాలికి జీవితఖైదు విధిస్తూ ఎల్బీ నగర్ 12వ అదనపు జిల్లా జడ్జి తీర్పు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



తనకు పిల్లలు కలగకుండా సోదరుడికి సంతానం కలగడంతో వదిన నుండి ఎదురైన హేళనలతో వ్యక్తిగత కక్ష పెంచుకుని సొంత సోదరుడి కుమారుడు రెండు నెలల పసి బాలుడిని హత్య చేసిన నిందితురాలికి జీవితఖైదు విధిస్తూ ఎల్బీ నగర్ 12వ అదనపు జిల్లా జడ్జి పి. ప్రదీప్ నాయక్ మంగళవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని అనాజ్ పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్వేత (21) పెళ్ళై ఏళ్లు గడిచిన తనకు పిల్లలు పుట్టకపోవడం లేదు. దీంతో ఇంట్లో తన సోదరుడి భార్య నుండి పిల్లలు పుట్టడం లేదనే హేళన చేస్తుందని తన వదినకు పుట్టిన రెండు నెలల పసికందును చంపేయాలని పథకం వేసింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో పక్కనే ఉన్న నీటి తొట్టిలో బాలుడిని పడేసింది. దీంతో ఆ బాలుడు మృతి చెందడంతో పోలీసులు చాలెంజ్ గా తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా తన సొంత ఇంటి ఆడబిడ్డ హత్యకు కారణం అయ్యిందని తేల్చడంతో నిందితురాలికి జీవితఖైదు , రూ . 10 వేలు జరిమానా విధిస్తూ ఎల్బీ నగర్ 12వ అదనపు జిల్లా జడ్జి పి. ప్రదీప్ నాయక్ మంగళవారం తీర్పు వెల్లడించారు..



## నిరుపేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్

**పటాన్ చెరు,విశాలభారతి**

నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టిందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎం ఆర్ మాట్లాడుతూ.. మొదటి విడతలో సొంత స్థలం కలిగి ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితులను దళారులను ఆశ్రయించవద్దని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో మాడల్ హౌస్ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో సొంతింటి కలను సహకారం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.




## స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన మాదిల్ల రవీందర్ రెడ్డి

**నర్సింహులు పేట, విశాలభారతి:**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్ తోరూర్ మరియు నర్సింహుల పేట గ్రామస్తులు మాదేల్ల రవీందర్ రెడ్డి గార్ల దాతృత్వంతో మొత్తం 73 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఇంచార్జ్ హెడ్మాస్టర్ వి. వెంకట్ రెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల కోసం రెగ్యులర్ అటెండెన్స్, లిటిల్ టీచర్స్, ప్రాక్టీస్ టెస్టులు, స్టూడెంట్స్ అడాప్షన్, పర్యవేక్షణ పాటించడం వల్ల మన మహబూబాబాద్ జిల్లా విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ స్థానంలో ఉండవచ్చని విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఏ ఓ ఎం బుచ్చయ్య, నాని ఓ ఆర్డినేటర్ పూర్ణ చందర్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## కామ్రేడ్ వీరారెడ్డి నేటికీ స్ఫూర్తిదాయకమే

**నూతనకల్, విశాలభారతి:**

పిడిఎస్యు విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి మల్లేపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కామ్రేడ్ యానాల వీరారెడ్డి నేటి యువతరానికి ఆదర్శప్రాయమని, ఆయన అడుగుజాడల్లో ముందుకు కొనసాగాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం నందు యానాల వీరారెడ్డి 34 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్డి యానాల వీరారెడ్డి తన ఉన్నతమైన చదువులను, ఉద్యమ అవసరాల కోసం వదిలేసుకొని సూర్యాపేట ప్రాంతం నుండి దేవరకొండ ప్రాంతానికి పూర్తి కాలపు కార్యకర్తగా వెళ్లి ఆ ప్రాంత ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారని అన్నారు. పాలేర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై, అధిక వడ్డీలపై, బ్లాక్ మార్కెట్లో ఎరువుల దందాపై పోరాడి విజయాల సాధించాడని అన్నారు. అనేకమంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పోరాడి పేదలకు మత్స్య కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాడని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎమ్.ఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మరికంటి ఉపేందర్, గడ్డం పాపయ్య, హమాలీ యూనియన్ నాయకులు వెంకన్న,శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





న్యూ ఇయర్ కోసం క్యూరియస్ గా వెయిట్ చేస్తోంది బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఆమె నటించిన రెండు బిగ్ టికెట్ మూవీస్ రెబెల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లు నెక్స్ట ఇయర్ రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. ఈ రెండు ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్స్ తనను ఆడియెన్స్ కు మరింత రీచ్ చేస్తాయని నిధి అగర్వాల్ ఆశిస్తోంది. రాజా సాబ్ సినిమాను మూవీ టీమ్ ఎంతో డెడికేటెడ్ గా రూపొందిస్తున్నారని, ప్రభాస్ తో కలిసి వర్క్ చేయడం మర్చిపోలేనని నిధి చెబుతోంది. అలాగే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటించడం ఎంతో హ్యాపీగా ఉందని తెలిపింది. ఈ రెండు భారీ చిత్రాలతో పాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్ ప్రైజింగ్ మూవీస్ ను న్యూ ఇయర్ లో అనౌన్స్ చేయనుంది నిధి అగర్వాల్.



## 'యాంటీ డ్రగ్ అవేర్ నెస్ ప్రోగ్రామ్' కు సపోర్ట్ గా రెబెల్ స్టార్ ప్రభాస్

సమాజ హితం కోరే ఏ కార్యక్రమానికైనా తన వంతు సపోర్ట్ అందించేందుకు ఎప్పుడూ ముందుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యాంటీ డ్రగ్ అవేర్ నెస్ కార్యక్రమానికి తన మద్ధతు ప్రకటించారు ప్రభాస్. ఈ కార్యక్రమాన్ని సపోర్ట్ చేస్తూ డ్రగ్స్ వద్దు అనే సందేశాన్ని అందించారు ప్రభాస్. తన మెసేజ్ తో కూడిన వీడియోను ఆయన రిలీజ్ చేశారు. ఈ వీడియోలో ప్రభాస్ స్పందిస్తూ - లైఫ్ లో మనకు బోలెడన్ని ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి. కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ ఉంది. మనల్ని ప్రేమించే మనషులు, మన కోసం బతికే మన వాళ్లు ఉన్నప్పుడు ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్. డ్రగ్స్ ను ఈ రోజు నుంచే వదిలేయండి. మీకు తెలిసిన ఎవరైనా డ్రగ్స్ కు బానిసలు అయితే టోల్ ఫ్రీ నెంబర్ 8712671111 కు కాల్ చేయండి. వారు పూర్తిగా కోలుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అని చెప్పారు.

## రోహిత్‌శెట్టి సూపర్‌కాప్ ఫిల్మ్



బాలీవుడ్‌లో పోలీస్ కథలను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడిగా పేరు తెచ్చుకున్నారు దర్శకుడు రోహిత్‌శెట్టి. 'కాప్ యూనివర్స్'లో భాగంగా ఆయన తీసిన 'సింగం' సిరీస్ చిత్రాలు పాపులర్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన మరో సూపర్‌కాప్ చిత్రానికి సిద్ధమవుతున్నారు. తనకు అత్యంత సన్నిహితుడు అయిన ముంబయి మాజీ జాయింట్ పోలీస్ కమిషనర్ రాకేష్ మారియా జీవిత కథ ఆధారంగా ఓ సినిమాను తెరకెక్కించబోతున్నారు. రోహిత్‌శెట్టి రూపొందించిన కాప్ యూనివర్స్ చిత్రాల పరిశోధన, సమాచార సేకరణ విషయంలో రాకేష్ మారియా ఎంతో సహాయాన్ని అందించారు. ఆయన ఇచ్చిన ఇన్‌పుట్స్‌తోనే తాను పోలీస్ కథలను అద్భుతంగా తీయగలిగానని రోహిత్‌శెట్టి అనేక సందర్భాల్లో తెలిపారు. ఈ నేపథ్యంలో పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా పేరున్న రాకేష్ మారియా జీవిత కథ ఆధారంగా సినిమా రాబోతుండటం ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాలో జాన్‌అబ్రహమ్ హీరోగా నటించనున్నారు. ఈ చిత్రం వేసవిలో సెట్స్‌మీదకు వెళ్లనుంది.



## అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొన్న బ్రహ్మాండ !

మమత ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లో ఆమని ప్రధాన పాత్రలో శ్రీమతి మమత సమర్పించు చిత్రం 'బ్రహ్మాండ' చిత్ర సహనిర్మాత శ్రీమతి దాసరి మమత మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫైనల్ మిక్సింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఆడియోను రిలీజ్ చేస్తామని చెప్పారు, నిర్మాత దాసరి సురేష్ ట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించాడు మా దర్శకుడు రాంబాబు గారు ఇప్పటివరకు ఎవరు చూడని చత్తీస్గఢ్ మరియు కర్ణాటక లొకేషన్ లలో సినిమా ను చిత్రీకరించాం ముఖ్యంగా ఆమని గారు బలగం జయరాం గారు కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు . ఆడియో రిలీజ్ అవ్వగానే సినిమా విడుదల చేస్తామని అన్నారు . చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలోనే ట్టమొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఈ చిత్రకథ మరియు స్క్రీన్ ప్లే ప్రేక్షకులను తప్పకుండా రంజింప చేస్తుంది. యాక్షన్స్ అన్ని మరియు డివోషనల్ థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి.



## బాలీవుడ్ కు దూరంగా, టాలీవుడ్ కు దగ్గరగా..

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. నార్త్ టు సౌత్ మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఆమె.. తాను చేయబోయే సినిమాల విషయంలో సెలెక్టివ్ గా ఉంటోంది. అన్ని విధాలుగా నచ్చితేనే ఓకే చెబుతున్న అమ్మడు.. అలా తక్కువ చిత్రాలతోనే ఎక్కువ ఫేమ్ దక్కించుకుందనే చెప్పాలి. మరాఠీ మూవీతో పదేళ్ల క్రితం సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన మృణాల్.. లవ్ సోనియా చిత్రంతో బీటౌన్ ఆడియన్స్ కు పరిచయమయ్యింది. ఆ తర్వాత బ్లాక్ బస్టర్ హిట్ సీతారామంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. ఎలా అలరించిందో స్పెషల్ గా చెప్పనక్కర్లేదేమో. తన అందం, అభినయంతో అందరినీ ఫిదా చేశారు.టాలీవుడ్ సీతగా మారిపోయి.. తెలుగు సినీ ప్రియుల హృదయాల్లో నిలిచిపోయింది. ఆ తర్వాత వివిధ హిందీ చిత్రాల్లో మెరిసిన బ్యూటీ.. నేచురల్ స్టార్ నాని సరసన హాయ్ నాన్నలో యాక్ట్ చేసి మెప్పించి మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. కానీ తెలుగులో హ్యాట్రిక్ మూవీ ఫ్యామిలీ స్టార్ తో హిట్ కొడుతారనుకున్నా అది జరగలేదు. చివరగా కల్కి 2898 ఏడీ మూవీలో క్యామియో రోల్ పోషించిన మృణాల్ ఠాకూర్.. ఇప్పుడు చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. బాలీవుడ్ లో పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హోనా హై, సన్ ఆఫ్ సర్దార్ 2, తమ్ హో తోహ్ చిత్రాల్లో నటిస్తున్నారు. తెలుగులో అడవి శేష్ డెకాయిట్ లో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ప్రభాస్ స్పిరిట్ మూవీలో కూడా ఆమెను హీరోయిన్ గా సెలెక్ట్ చేసే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆ సినిమా షూటింగ్ దాదాపు రెండేళ్లపాటు జరుగుతుందని సమాచారం. ఒకవేళ ఆ ఛాన్స్ దక్కితే ఆమె తెలుగులో మరింత క్రేజ్ ను సంపాదించుకోవడం పక్కా. అయితే ఇప్పుడు.. హైదరాబాద్ షిఫ్ట్ అయ్యే ప్లాన్ లో మృణాల్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే అనేక మంది భామలు.. తెలుగులో బిజీ అయ్యాక హైదరాబాద్ లో సొంత ఇల్లును కొనుగోలు చేసి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మృణాల్ కూడా హైదరాబాద్ లో స్థిర నివాసం కోసం వెతుకుతున్నట్లు సమాచారం. మరి ఈ వార్తల్లో నిజమెంతో.. మృణాల్ హైదరాబాద్ కు షిఫ్ట్ అవుతారో లేదో వేచి చూడాలి. మృణాల్ హైదరాబాద్ లో ఉండడానికి ముఖ్య కారణం బాలీవుడ్ లో కంటే అమ్మడికి తెలుగులోనే మంచి క్రేజ్ దక్కుతోంది. పైగా హిందీలో ఆఫర్స్ వచ్చినా అవి చిన్న తరహాలో ఉంటున్నాయి. ఇక తెలుగులో హీరోయిన్స్ కొరత ఎప్పటికి ఉంటుంది. పైగా పాన్ ఇండియా రేంజ్ లో సినిమాలు ఎక్కువగా వస్తున్నాయి. అయితే ఇటు తెలుగులో అటు హిందీలో తెలిసిన హీరోయిన్స్ దొరకడం కష్టమే అవుతుంది. ఇక ఆ క్యాటగిరీ సినిమాలకు మృణాల్ పర్ఫెక్ట్ ఛాయిస్. అందుకే అమ్మడు హైదరాబాద్ లో ఉంటే నిర్మాతలకు కూడా అందుబాటులో ఉండవచ్చు. ప్రతీసారి ట్రావెలింగ్ ఖర్చుల భారం తగ్గుతుంది. ఏదేమైనా మృణాల్ ఇప్పుడు టాలీవుడ్ లో రష్మిక తరువాత బెస్ట్ హీరోయిన్ గా అందుబాటులో ఉండాలని చూస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.